REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 శుక్రవారం 2-1-59

# జమీన్ రైతు

సంపుటి 31 ∶ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ∶ సంచిక 1

### శ్రీ గోలి శంకరయ్య దీక్ష ఆధారంగా

# నెల్లూరులో అరాజకశక్తుల స్వైరవిహారం !

## డాక్టరు రామచంద్రారెడ్డి పిచ్చిచేష్టలతో ప్రారంభమైన అలజడి ఉద్రిక్తమై, కల్లోలమై తుపాకికాల్పులకు దారితీసింది

### ఒకరి మరణం: ఆర్గురికి గాయాలు

—o—

### అరెస్టు గావింపబడిన రామచంద్రారెడ్డి పోలీస్ కళ్లుగప్పి పరారయ్యాడు

### శంకరయ్య దీక్ష విరమించాడు : టౌను ప్రశాంతంగా వున్నది

రెండు మాసాలు కాకముందే నెల్లూరు పట్టణం మరొకసారి అరాజకానికి గురియైంది. బియ్యంధరల తగ్గింపు విషయంలో డిసెంబరు 21 తేది నుండి సాగించబడుతున్న గోలి శంకరయ్యగారి నిరాహారదీక్ష పర్యవసానంగా, డాక్టరు పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి హద్దుమీరిన ప్రవర్తనతో, పరిస్థితులు వుద్రిక్తమై, గుంపులను చెదరగొట్టుటకు బాష్పవాయువు ప్రయోగింపబడి, 144 సెక్షను విధించబడి, కడకు తుపాకి కాల్పులు సాగించవలసివచ్చింది. స్టోనుహౌసుపేట బ్రిడ్జి వద్ద, ప్రాణరక్షణకు పోలీస్ తుపాకులు ప్రేల్చగా, ఒక అమాయకవ్యక్తి మరణించాడు; ఆర్గురు గాయబడ్డారు,

డాక్టరు రామచంద్రారెడ్డి అరెస్టుచేయబడి, పోలీస్ వ్యానులో గూడూరుకు తీసుకపోబడగా, పోలీస్ నిర్బంధంనుండి తప్పించుకొని పోయాడు. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, కలెక్టరు ప్రభృతుల కోర్కెపై 31తేది సాయంకాలం శంకరయ్య దీక్ష విరమించి, హాస్పటల్లో చికిత్సపొందుతూ కోలుకుంటున్నాడు. నిన్న నేడుగూడా పట్టణం ప్రశాంతంగా వున్నది.

రూపాయకు రెండుశేర్లు బియ్యం అమ్మించాలని శ్రీ గోలి శంకరయ్యగారు గత 21 తేది ప్రాయోపవేశ దీక్ష ప్రారంభించారు. ఆ రెండుశేర్లు నెల్లూరు బియ్యంగా వుండాలని తర్వాత చేర్చబడింది. అది వారి అభిప్రాయమో, ప్రక్కనచేరిన దుష్టగ్రహాల చేష్టో తెలియదు. కాని రూపాయకు రెండు శేర్లు అమ్మించాలనే వాదంలోని సబబు, న్యాయమూ, నెల్లూరుబియ్యమే కావాలన డంలో కనుపించ లేదు.

శంకరయ్యగారు దీక్ష ప్రారంభించగా; ఆందోళనకు ఒక కార్యాచరణ సమితి ఏర్పడింది. సభలు, రాయబారాలు, వుత్సవాలు జరిగాయి. హుండీ వంటకంగూడా సాగింది. కార్యాచరణ సభ్యులు- రామకోటయ్య, వెంకట్రామయ్య యిత్యాది అశాంతి, అల్లరి సమయాల్లో సాక్షాత్కరించే పాతవారే.

శంకరయ్య దీక్ష ఆరంభం పట్ల ప్రజల సానుభూతి వుండినది. ముఖ్యంగా మధ్య తరగతి, పేద ప్రజలు చౌకగా బియ్యం కోరేవారే కదా! కాని కేంద్రప్రభుత్వానికి సంబంధించిన యీ సమస్యను, స్థానికంగా పరిష్కరించమనడం, దానికి ప్రాయోపవేశం చేయడం పట్ల భిన్నాభిప్రాయాలుండినవి. చౌకధరకు బియ్యం యివ్వాలనే దానిపట్ల మా సానుభూతి ప్రదర్శించాము గాని నిరాహారదీక్షను సమర్థించలేక పోయాము. ఏదో ఒక మిషతో అశాంతి కల్గించాలనేవారు తప్ప, ధాన్యంధరలవంటి సమస్యలను యీ విధంగా పరిష్కరించాలనేవారు వుండరు.

30 తేది వరకు పరిస్థితులు ప్రశాంతంగానే వుండినవి. 30 తేది శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రభృతులు శంకరయ్యగారిని కలుసుకొని, ఇది ప్రభుత్వం పరిష్కరించవలసిన యావద్భారత సమస్య అని, తాము ప్రభుత్వాలు కోరవలసి, శ్రీ కృష్ణమాచారి ప్రభృతులు, ఒకటి రెండు చౌకడిపోలు పెట్టి నెల్లూరు బియ్యం రూపాయకు రెండు శేర్లు అమ్మించగలవని వాగ్దానం చేస్తూ, దీక్ష విరమించవలసిందిగా కోరారు. శంకరయ్య సమ్మతించినారుగాని, ప్రక్కగ్రహాల వల్లనేమో, అది జరుగలేదు.

31 తేది వుదయం డాక్టరు రామచంద్రారెడ్డిగారు ప్రవేశించి తిక్కరాజువారి సత్రం వద్దవున్న పోలీస్ కానిస్టేబుల్సు టోపీలను పెరికి వేయడంతో ప్రారంభమైంది కల్లోలం. రామచంద్రారెడ్డి ఒక కానిస్టేబులును దుర్భాషలాడి, యిద్దరు కానిస్టేబుల్సు టోపీలులాగి

—తరువాయి 6 పేజీలో

కట్టుకొంటూవుంటే హాయిగా వున్నది



రాయవరపు శంకరయ్య అండ్ సన్సు

CLOTH MERCHANTS

ట్రంకురోడ్డు Tel : 138 నెల్లూరు

RATES ARE FIXED PLEASE

# హైదరాబాద్ లేఖ

★★★ మా విలేకరి ★★★

## శాసనసభ సమావేశం

## చర్చలు, నిర్ణయాలు-సమీక్ష

ఆంధ్రప్రదేశ్ శాసనసభల శీతాకాల సమావేశాలు దాదాపు 25 రోజులు, ఒక్కొక్క రోజున ఉదయం, సాయంత్రంకూడా చర్చలుజరిపి, గత 20 తేది ముగిసాయి. మళ్లీ ఫిబ్రవరిలో బడ్జెటుకోసం సమావేశమవుతాయి.

విశ్వవిద్యాలయబిల్లులు, జిల్లా పరిషత్తులు పంచాయితీ సమితులబిల్లు, ఆహార పరిస్థితిపై చర్చ, వేతనాలసంఘ సిఫార్సులు, సంజీవరెడ్డి మంత్రివర్గంపై అసంతృప్తివాదుల తిరుగుబాటు, తత్ఫలితంగా దాదాపు 20 ఏళ్లుగా తెలంగాణా కాంగ్రెసు రాజకీయాల్లో ప్రముఖపాత్రవహించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు కాంగ్రెసునుంచి తాత్కాలికంగా తొలగింపు — ఈ సమావేశ సందర్భంలో జరిగిన ప్రధానఘట్టాలు. వీటన్నింటిపై జరిగిన నిర్ణయాలు నిరాశాజనకంగా వున్నాయని వేరేచెప్పనక్కరలేదు.

ఈ నిర్ణయాల స్వభావాలు ఎలా వున్నప్పటికీ ఈ నిర్ణయాలు చేయడానికి ప్రభుత్వం అవలంబించిన మార్గం, పద్ధతి శోచనీయంగా వున్నది.

★

విశ్వవిద్యాలయాల బిల్లులను అసలు ప్రజలకుచేసిన బహిరంగ వాగ్దానాలకు భిన్నంగా రూపొందించారు. వీటిని శాసనసభలలోను బయటను చాలామంది విమర్శించారు. కాంగ్రెసుపార్టీ సభ్యులుకూడా ఖండించారు. ప్రజాభిప్రాయ సేకరణకై చిత్తుబిల్లును విడుదలచేసిననాటికంటే శాసనసభ ముందుకు వచ్చిన బిల్లు ఘోరంగావుంది. తరువాత శాసనసభల్లో సాధారణచర్చజరిగి సెలెక్టుకమిటీకి వెళ్లి వచ్చిన బిల్లుయింకా అధ్వాన్నతరంగా రూపొందింది. ప్రజాభిప్రాయదృష్టితో తగుమార్పులుచేసి అందరికీ వీలయినంతవరకు అంగీకారయోగ్యంగా శాసనాన్ని రూపొందించే ఉద్దేశంతో చిత్తుబిల్లులను ప్రజాభిప్రాయ సేకరణకై పంపుతారు. విశ్వవిద్యాలయ బిల్లులను అలా విడుదలచేసిన తరువాత పలువురు విద్యావేత్తలు, వీరికిమించి రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల సెనేట్లు ఈ బిల్లులద్వారా తలపెట్టిన మార్పులను ప్రతిఘటించారు. దీన్ని మంత్రివర్గం ఖాతరుచేయలేదు. శాసనసభలో సభ్యులు చేసిన విమర్శలదృష్ట్యా తగు మార్పులతో ఇంకా చక్కబరచే ఉద్దేశంతో ఏబిల్లునైనా శాసనసభా సెలెక్టుకమిటీకి పంపిస్తారు. ఉస్మానియా, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలబిల్లులపై వేసిన సెలెక్టుకమిటీలు, బిల్లును బాగుచేసేబదులు ఇంకా ఘోరంగా తయారుచేశాయి. సెలెక్టుకమిటీని కాంగ్రెసు సభ్యులు కేవలం విద్యామంత్రిగారికి పత్తాసు ఇవ్వడానికే తోడ్పడ్డారు. కాని తమ విధ్యుక్తధర్మం నెరవేర్చలేకపోయారని వేరేచెప్పనక్కరలేదు. అలాగే శాసనసభలో పార్టీ "ముబలోల" సహాయంతో మెజారిటీగా ప్రతిపక్షాల ప్రతిసవరణను త్రోసిరాజని విద్యామంత్రిగారు బిల్లులకు సారధ్యం వహించారు. చర్చల్లో చేసేపాలనను ప్రజాస్వామ్యం అంటారు. సంజీవరెడ్డి ప్రభుత్వం హయాంలో అక్షరాలా సంఖ్యలతో పరిపాలనే ప్రజాస్వామ్యంగా భావించవలసి వుంటుంది.

మంత్రివర్గానికి భిన్నమైన అభిప్రాయాలు వెలిబుచ్చేవారు పార్టీలోపలివారైనా వెలుపలివారైనా, సంఖ్య ఇప్పటికి తక్కువే అయినా, వారు ప్రజాప్రతినిధులే. వారి అభిప్రాయాలనుకూడా గౌరవించి అంగీకరించడానికి వీలుండేదేమో ప్రభుత్వపక్షం

## నెహ్రూకు 11 పేజీల నివేదిక: 45 మంది శాసనసభ్యుల సంతకాలు?.....

ఆలోచించాలి. అప్పుడే ప్రజాస్వామ్యం విజయవంతమవుతుంది. అన్ని రాజకీయ పార్టీల భావనా ప్రయోజనం ప్రజలకు దేశానికీ కలుగుతుంది. ఇలాంటిసలహా సంప్రదింపులు, ఇచ్చిపుచ్చుకోవడాలు వున్నప్పుడే ఒక పార్టీ ప్రభుత్వంచేసిన ప్రతిశాసనాన్ని మరొకపార్టీ ప్రభుత్వంరాగానే రద్దుచేయడమో, సవరించడమో అవసరముండదు.

★

జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితుల బిల్లుకూడా మంత్రి బసవరాజుగారు, ఇది చరిత్రాత్మకమైన పరిపాలనాత్మక సంస్కరణ అని చెప్తున్నా, అందులో అధికార వికేంద్రీకరణ కాని, బలవంతరాయ్ మెహతా కమిటీ ఆశించిన స్థానిక వికాసకార్యక్రమాల నిర్వహణలో ప్రజల చొరవకు అవకాశం కాని కనపడదు. ఈ బిల్లు ప్రస్తుత రూపంలో చట్టమైతే ఏర్పడే జిల్లాపరిషత్తులు, పంచాయితీ సమితులు నామమాత్రమై, కార్య నిర్వాహకోద్యోగుల విస్తృతాధికారాలక్రింద కేవలం ప్రభుత్వం పైనుంచి పంపిన స్కీములను, ప్రభుత్వం నిర్ణయించిన ఖర్చుమేరకు మంజూరు చేయడంవినా మరేమీ చేయలేని స్థితిలో వుంటాయి. జిల్లా పరిషత్తుకు కలెక్టరును అధ్యక్షుడుగా చేయడంకంటే అప్రజాస్వామిక ఆలోచన, విధానం మరొకటి వుండదు. స్వేచ్ఛగా ఆలోచించి నిర్ణయం చేయగలగడం ప్రజాస్వామిక కార్యనిర్వహణకు ప్రధాన లక్షణం. ప్రభుత్వ ఆజ్ఞలను అనువర్తించే జిల్లాకలెక్టరు అధ్యక్షుడుగా వుంటే, అతనిద్వారా వెల్లడయే ప్రభుత్వాభిప్రాయాలను నిర్లక్ష్యంచి, నిర్ణయాలుచేయడం, చేసి నెగ్గించుకోవడం ఎంత ఎన్నికైన సభ్యులకైనా దుస్సాధ్యం. ఈ బిల్లుద్వారా ఇప్పటి జిల్లా బోర్డుల అధికారాలను, జిల్లాపరిషత్తులకు అప్పగించే అధికారం ప్రభుత్వానికి వుంటుంది. కాని అలా తప్పకుండా అప్పగించా అని ఎక్కడా లేదు. ముఖ్యరాజకీయాల కారణంగా పైనుంచి జోక్యాలు హెచ్చు కావడంవలన జిల్లాబోర్డుల వుపయోగం ప్రజలకు ఇటీవల కనిపించలేదు. కాని యిలాంటి జోక్యం తక్కువగా వున్నరోజుల్లో వాటికున్న పరిమితాధికారాల్లోనే అవి ఎంతో సేవను, ముఖ్యంగా విద్యారంగంలో, కొన్ని జిల్లాల్లో చేశాయి. వాటికున్నపాటి అధికారాలు, ప్రజాస్వామిక స్వభావం ఈ జిల్లా పరిషత్తులకు వుండవు. పంచాయితీల ద్వారా ఎన్నికయే సమితులుకూడా పంచాయితీల పెత్తనంకలిగి వాటి కార్యకలాపాలకు అడ్డుతగిలేటట్టే వుంటాయికాని, పంచాయితీ పరిపాలన గ్రామాలలో శక్తివంతంగా జరిగేట్టు తోడ్పడజాలవు.

దేశంకోసం గాంధీజీ వూహించిన వికేంద్రీకృత రాజ్యాంగ వ్యవస్థలో గ్రామ పంచాయతీ ప్రాతిపదికపై జిల్లా, రాష్ట్ర, కేంద్ర పరిషత్తులు ఏర్పడాలని కోరారు కాని సమష్టి శ్రేయస్సుకోసం పంచాయితీలు తమ సర్వ స్వతంత్రాధికారాలను పై పరిషత్తులకు దఖలు చేయాలన్నారు. ఈ బిల్లు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తన అధికారాలలో అతిసామాన్యమైన కొన్నింటిని క్రింది సంస్థలకు దఖలు చేస్తుంది. ఈ విధంగా ఈబిల్లుకూడా, అధికారాలన్నింటినీ తమ హస్తాల్లోనే ఉంచుకోవాలనే ప్రభుత్వ నిశ్చయాన్నే ప్రతిబింబిస్తున్నది.

★

—తరువాయి 9 వ పేజీలో



ఈ సంవత్సరం 'భారత రత్న' బిరుదును పొందిన డాక్టరు ధోండే కేశవ కార్వే— ఎడమవైపు రాగిఆకు ఆకారంలోవున్న పతకంచూడవచ్చు.

అధికమైన మిరప పంటకు

మా నాగలి మార్కు

చిల్లీ మిక్చరు

వాడండి

నత్రజని 10%; భాస్వరం 9.5%; పొటాష్ 2.5%. యీ పాళ్ళతో శాస్త్రయుక్తముగ తయారు చేయబడిన మా చిల్లీ మిక్చరు వాడి మిరప పంటను అధికం చేయండి.

ఆంధ్ర బోన్ మిల్లు కంపెనీ

స్టోక్‌హవుస్‌పేట (రేబాలవారిసందు) — నెల్లూరు

టెలిఫోన్ : 67.

సీమపందులు - దున్నపోతులు ఏలం

యార్కుషైరు - బెర్కుషైరు సీమపందులున్నూ - ముర్రా - బండ్లకు పనికివచ్చు నాటుదున్నపోతులున్నూ 7-1-1959 తేది మధ్యాహ్నము 3 గంటలకు నెల్లూరుజిల్లా - రాపూరు సమీపం మద్దూరుపల్లెలో యేలము ద్వారా విక్రయించబడును.

—నెల్లూరు వెంకటరెడ్డి.

# ఆత్మకూరు ఓట్ల వివరాలు

28-12-58 తేది జరిగిన ఆత్మకూరు ఉపఎన్నికలో వివిధ అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలను పోలింగు స్టేషన్లవారీగా దిగువ యిస్తున్నాము. ఒక పోలింగులోని అన్నిబూతుల ఓట్లు కలిపి యివ్వబడినవి.

| పోలింగు స్టేషను | కాంగ్రెస్ అభ్యర్థి ఆనం సంజీవరెడ్డి | ప్ర.సో.పా. అభ్యర్థి జి.సి. కొండయ్య | స్వతంత్ర అభ్యర్థి డా. రామచంద్రారెడ్డి |
|---|---|---|---|
| **అనంతసాగరం ఫిర్కా:** | | | |
| బొమ్మవరం అగ్రహారం | 589 | 156 | 7 |
| మంగుపల్లి | 806 | 275 | 16 |
| పడమటికంభంపాడు | 404 | 297 | 7 |
| ఉప్పలపాడు | 640 | 132 | 3 |
| ముస్తాపురం | 796 | 79 | 8 |
| అనంతసాగరం | 1017 | 581 | 13 |
| కామిరెడ్డిపాడు | 440 | 24 | 2 |
| గారంవరం | 202 | 218 | 3 |
| వెంగంపల్లి | 199 | 786 | 7 |
| దేవరాయపల్లి బిట్ I | 191 | 220 | — |
| దేవరాయపల్లి బిట్ II | 447 | 380 | 4 |
| **మహిమలూరు ఫిర్కా:** | | | |
| పొంగూరు | 648 | 444 | 13 |
| మినగల్లు | 225 | 240 | 5 |
| రామస్వామిపల్లె | 67 | 305 | 6 |
| మహిమలూరు | 418 | 657 | 13 |
| కరిటంపాడు | 133 | 549 | 11 |
| డి. సి. పల్లె | 181 | 224 | 6 |
| గండ్లపీడు | 208 | 224 | 3 |
| అరవీడు | 332 | 210 | 6 |
| దూబగుంట | 182 | 414 | 6 |
| బోయిలచిరువెళ్ళ | 184 | 288 | 3 |
| రేవూరు | 85 | 355 | 7 |
| రేపూరు | 454 | 224 | 6 |
| మురగళ్ళ | 85 | 728 | 6 |
| **ఆత్మకూరు ఫిర్కా:** | | | |
| ఆత్మకూరుటౌను | 1602 | 1516 | 35 |
| చేరారెడ్డిపల్లె | 325 | 274 | 13 |
| అప్పారావుపాలెం | 166 | 368 | 4 |
| బట్టేపాడు | 696 | 233 | 5 |
| నవ్వూరుపాడు | 298 | 111 | — |
| నెల్లోయడపల్లి | 561 | 208 | 4 |
| రాజవోలు | 430 | 84 | 8 |
| వాసిలి | 190 | 573 | 3 |
| కొలగట్ల | 381 | 89 | 2 |
| **అనుమసముద్రంపేట ఫిర్కా:** | | | |
| పునుగోడు | 512 | 35 | 3 |
| గుడిపాడు | 249 | 461 | 17 |
| ఎ. యస్. పేట | 709 | 680 | 12 |
| శివ్వూరుపాడు | 94 | 277 | 7 |
| కొండమీదికొండూరు | 168 | 181 | 7 |
| పెరిమన | 250 | 290 | 10 |
| పెదబ్బిపురం | 94 | 218 | 4 |
| చాటగోతువరం | 151 | 175 | 7 |
| **చిరమనఫిర్కా:** | | | |
| కొరిమెర్ల | 259 | 264 | 11 |
| హసనాపురం | 133 | 383 | 2 |
| శ్రీకొలను | 250 | 398 | 6 |
| తిలపూరుపాడు | 88 | 249 | 3 |
| చిరమన | 321 | 414 | 13 |
| కావలియడవల్లి | 128 | 620 | 5 |
| జమ్మవరం | 13 | 564 | — |
| పాతివాపురం | 70 | 601 | 1 |
| గుంపర్లపాడు | 256 | 130 | 4 |
| కమ్మవారిపాలెం | 269 | 293 | 1 |
| **విరువూరు ఫిర్కా:** | | | |
| ఉలవపల్లి | 229 | 98 | 2 |
| పాడేరు | 110 | 477 | 5 |
| పెనుమాళ్ళపాడు | 72 | 406 | 2 |
| వెల్లేరు | 183 | 330 | 4 |
| పాతపాడు | 236 | 285 | — |
| నావూరు | 392 | 499 | 16 |
| బత్తులపల్లి | 305 | 274 | 2 |
| మాముడూరు | 355 | 216 | 5 |
| నారాయణపాలెం | 220 | 207 | 5 |
| విరువూరు | 620 | 272 | 16 |
| కేదురుపల్లి | 334 | 378 | 6 |
| నరహమ్మదాపురం | 363 | 348 | 4 |
| కాటిపర్తి | 1060 | 462 | 18 |
| అమ్మవారిపాలెం | 287 | 399 | 4 |
| ప్రభుత్వోద్యోగుల ఓట్లు | 17 | 1 | — |

THE CANARA BANKING CORPORATION LIMITED.
కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
వారితో బ్యాంకి వ్యాపారముచేయుటకు అన్నివేళలూ మంచివేళలే.
సంతోషపూర్వకముగా మీ సేవచేయు బ్యాంకుకు యిచ్చాడేండి. రూ. 10/-ల ప్రారంభ డిపాజిటుతో మీఖాతాను ప్రారంభించమని మమ్ములనడగండి.
ఆంధ్రప్రదేశ్ లో మా బ్రాంచీలు:
నెల్లూరు - కడప - సికింద్రాబాదు - హైదరాబాదు - ఆదోని - రాయదుర్గం - చిత్తూరు - ప్రొద్దటూరు.
స్థాపితము: 1906. హెడ్డాఫీసు: ఉడిపి, సౌత్ ఇండియా.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు
ఆలమూరు పోస్టు * తూర్పు గోదావరిజిల్లా
ప్రశస్తమైన ఆయుర్వేద ఔషధములు లభించును
ఆంధ్రప్రదేశమందంతటను బ్రాంచీలు - ఏజన్సీలు గలవు
బ్రాంచి :: ట్రంకురోడ్డు - నెల్లూరు

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారిణి డిపో
మా "భువనేశ్వరి" గుళికలు (రిజిస్టర్డు) పక్షవాతం, రుద్రివాతం, వచ్చు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధముమాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించినది ప్రపంచములో లేదు.
ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్ పోస్టేజి వేరు.
'ఆయుర్వేదకేసరి' - 'వైద్యవిశారద' 'కవిరాజ్' కాకర్ల వెంకటప్పయ్య
పక్షవాతస్పెషలిస్టు (రిజిస్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి - నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
15, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోను నెం. 71354 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవెల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును



# ఆత్మకూరు స్థానాన్ని కాంగ్రెస్ నిల్పుకున్నది

ఆత్మకూరు ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆనం సంజీవరెడ్డి గారు గెలుపొందారు. ప్రజాసోషలిస్టు అభ్యర్థి శ్రీ జి. సి. కొండయ్య గారికంటే, కాంగ్రెస్ అభ్యర్థికి 29 ఓట్లుమాత్రం ఎక్కువగా వచ్చినవి. ఆనం సంజీవరెడ్డి గారికిది కేవలం సాంకేతిక విజయం. ఒక రాజకీయవాది భావ్యం చెప్పినట్లు, కాంగ్రెస్ విజయం నైతికపరాజయమని చెప్ప వచ్చునేమో!

కాంగ్రెస్ అభ్యర్థివిజయం ఖచ్చితమనేది అందరం విశ్వసించాము. కాని మెజారిటీ యింత తక్కువగా వుంటుందని వూహించలేదు. కనీసం మూడువేల మెజారిటీకి తక్కువ లేకుండా వస్తుందనుకున్నాము.

## ఓటింగు వివరం

నియోజకవర్గంలోని 67,749 మంది ఓటర్లకు గాను 46,976 ఓట్లు పోలైనవి. అంటే నూటికి 70 ఓట్లుపోలైనవన్నమాట. ఇందులో

శ్రీ ఆనం సంజీవరెడ్డి - 22380
(కాంగ్రెస్ అభ్యర్థి)
శ్రీ జి. సి. కొండయ్య - 22351
(ప్ర. సో. అభ్యర్థి)
డాక్టరు పుచ్చలపల్లి రామ చంద్రారెడ్డి (స్వ. అభ్యర్థి) - 437

ఓట్లు వచ్చినవి. 1808 ఓట్లు చెడిపోయినవి. (పోలింగువారి వివరం యీ సంచికలోనే స్థలాంతరమున యివ్వబడినవి).

ఫిర్కాలవారీగా జూస్తే అనంతసాగరం, ఆత్మకూరు, వింజమూరు ఫిర్కాలు కాంగ్రెస్ అభ్యర్థికి; తక్కిన మూడుఫిర్కాలు కొండయ్యకు అధికసంఖ్యలో ఓట్లను యిచ్చినవి.

కాంగ్రెస్ అభ్యర్థి ఫిర్కాఅయిన అనంతసాగరంలో సంజీవరెడ్డి మెజారిటీ సంపాయించుటలో కలుగగా; కొండయ్య తనఫిర్కాఅయిన ఆత్మకూరులో అధికసంఖ్య పొందలేకపోయారు. అయితే యిరువురు అభ్యర్థులూ తమతమ స్వగ్రామాలలోమాత్రం (సంజీవరెడ్డి—కామిరెడ్డిపాడు; కొండయ్య—వాశిలి) మెజారిటీ పొందారు.

## ఫిర్కాలవారీగా

ఫిర్కాలవారీగా ఆయా అభ్యర్థులకు యీ క్రిందివిధంగా ఓట్లువచ్చినవి.

| ఫిర్కా | కాం. | ప్ర.సో. | స్వ. |
|---|---|---|---|
| అనంతసాగరం | 5731 | 3148 | 70 |
| మహిమలూరు | 3202 | 4862 | 91 |
| ఆత్మకూరు | 4649 | 3456 | 74 |
| అనుమసముద్రంపేట - | 2227 | 2317 | 67 |
| చిరమన | 1788 | 3916 | 46 |
| వింజమూరు | 4766 | 4651 | 89 |

## తలక్రిందులైన అంచనాలు

ఓటింగు అంచనాలు తలక్రిందులైనవి. చివరి రెండుమూడు రోజులలో అనూహితమైనమార్పు వచ్చింది. కొండయ్యవర్గంవారు సైతం కాంగ్రెస్ఫిర్కాగా ఆమోదించిన వింజమూరులోనే కాంగ్రెస్‌కు నూరు ఓట్లు మెజారిటీ వచ్చిందంటే, యిక తక్కినచోట్ల తలక్రిందులు కావడంలో ఆశ్చర్యంలేదు. ఒక్క అనంతసాగరం ఫిర్కాలోతప్ప — తక్కిన అన్నిఫిర్కాలలోనూ పోలింగుకు వారంరోజులు ముందువున్న కాంగ్రెస్ అనుకూల వాతావరణం, లోలోపల మారిపోయి, చివరకు యీ విధంగా పరిణమించిందంటే, సంస్థాయాశ్చర్యాలు కలుగకమానవు.

## కారణమేమి?

చివరి నిముషంలోని యీ మార్పుకు, కారణాలేమో యిదమిద్ధంగా చెప్పలేము. కాని ప్రత్యేకంగా ఏదో జరిగిందని మాత్రం చెప్పకతప్పదు. ఈ చివరి నిముషపు మోసానికి ప్రబలమైన కారణం వుండితీరాలి. అది ఏమైంది చెప్పలేము. పరస్పర ఆరోపణలు ఎన్నిక అనంతరం అనవసరం.

కాని కులాలరీత్యా ఎన్నికలలో ఆలోచనలు జరగడం దేశానిష్టదాయకం. పోలింగుల వారీ ఓట్లవివరాలుజూస్తే యీ తత్వం ఎంత ప్రబలంగా పనిచేసింది అర్థమవుతుంది. కాంగ్రెస్‌కు ఆఖరు ఘడియలలో అనుకూలంగా పరిణమించిన వాతావరణాల్లో ముఖ్యమైనది యిదే. కొండయ్యకు ఓటర్ల సంఖ్యలో కొద్ది ఒకటిరెండు తక్కువవుంటే వుండవచ్చుగాని, యింకేవిధంగా కూడా కాంగ్రెస్ అభ్యర్థికంటే వెనుకబడలేదు సరిగదా, యింకా ముందు మిగిలాడని అంటారు. ఈ ఎన్నికలో కొండయ్యకువచ్చిన సహాయం, సహకారం అనూహితమైనవని; కొండయ్య కూడా ఆశించివుండడని: యికముందు యిలాంటి సహకారం వారికి లభించడం దుర్లభమని చూచినవారంటారు. ఏ పోలింగులో తనకెన్ని ఓట్లువచ్చేది ఎన్నిక సమయంలో ముందుగానే కొండయ్య ఖచ్చితంగా చెప్పగలుగుతుండేవాడంటే, లోలోపల ఎంత కృషిజరిగివుంటుందో మనం వూహించుకోవచ్చు.


కాంగ్రెస్ అభ్యర్థితరఫుంగా జనస్తోమకేగాని, క్రమబద్ధంగా, పకడ్బందీగా పనిజరగలేదంటారు. అదీగాక కొండయ్య అరునెలల ముందునుండి ఒకటికి పదిసార్లు గ్రామాలు తిరిగి, ప్రచారంచేసి, వాగ్దానాలుపొందగా; కాంగ్రెస్అభ్యర్థి ఆఖరుక్షణంలో రంగంలో దిగడం కొంతనష్టాన్ని కల్గించివుంటుంది.

## తిరుపతినాయుడు ఆదర్శం

నియోజకవర్గమంతా కులతత్వాలతో మార్మోగిపోగా, ఆ ప్రవాహంలో కొట్టుకపోకుండా, ఆదర్శప్రాయంగా నిలిచారు శ్రీ

—కొరక 7-వ పేజీలో


ఒక అవసరానికి
పొదుపు చేయండి




ఇలాగ ఏదో ఒక అవసరానికిగాను—ప్రభుత్వం ప్రవేశ పెట్టిన

కొత్త
గడువు డిపాజిటు పొదుపు పథకం లో

ప్రతి నెలా మీ పొదుపు ధనాన్ని మదుపు పెట్టండి

నెలసరి డిపాజిట్లు ▶ ప్రతి నెలా రు 5, 10, 20, 50, 100, 200 చొప్పున.

నెలసరి రు 10 ల డిపాజిట్లపై లభించేది ▶ 5-ఏళ్ల తర్వాత రు 650, 10-ఏళ్ల తర్వాత రు 1,450

డిపాజిటు పరిమితి ▶ ఒక్కరు విడిగా రు 12,000, ఇద్దరు వ్యక్తులు కలసి అయితే రు.21,000 ల వరకు డిపాజిటు చేయవచ్చును.

డిపాజిట్లు కొనసాగించ లేక పోతే ▶ (అ) పరిణతి తేదీ పొడిగించే షరతుపై, 5-ఏళ్ల డిపాజిట్లకు 5 నెలలు; 10-ఏళ్ల డిపాజిట్లకు 10 నెలలు నెలసరి జమలలో అంతరాయం వుండవచ్చును;
(ఆ) పరిణతి చెందినాక దామాషా ప్రకారం సొమ్ము వాపసు తీసుకొనవచ్చును.

దగ్గరలో వున్న పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు గాని
జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ
గాని ఈ పథకం విషయమై పూర్తి వివరాలు
మీకు సంతోషంతో తెలియజేస్తాయి

D.A.58/344


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.